# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ-వరంగల్ రీజియన్

## టెండరు ప్రకటన

### CHIT T.N.No.04/EE: WL/2023-24, తేది 04-12-2023

టి.యస్.ఆర్.టి.సి యొక్క రిజిస్ట్రర్డ్ కాంట్రాక్టర్లు మరియు ఇతర శాఖలైన ఆర్.అండ్ బి, పి.డబ్ల్యూ డి. రైల్వే మున్సిపల్ కార్పొరేషన్ వగైరా వారి నుండి ఈ క్రింది పనులకు రీజినల్ మేనేజర్ టి.ఎస్.ఆర్.టి.సి వరంగల్ వారి కార్యాలయంలో తేది 13-12-2023 మధ్యాహ్నం 2.00గం॥ల వరకు సీల్డు టెండర్ కవర్లు స్వీకరించబడును, టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు తెరవబడును. టెండర్లు తెరుచు సమయంలో టెండరు దారులను లేదా వారి అధీకృత ప్రతినిధులను మాత్రమే అనుమతించబడును. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కాంట్రాక్టర్లు దిగువ తెలిపిన నిర్ణీత రిజిస్ట్రేషన్ క్లాస్ కలిగియున్నవారు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు. ఇతర శాఖలలో రిజిస్ట్రర్డ్ కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ సమయము లోపు విధిగా టి.యస్.ఆర్.టి.సిలో రిజిస్ట్రర్ చేయించుకోవలెను.

| క్రమ సంఖ్య | పనిపేరు | పనియొక్క అంచనా విలువ రూ॥లలో | టెండర్‌తో పాటు 5% దరావత్తు మొత్తం డి.డి.రూపంలో రూ॥లలో | పూర్తిచేయు కాలవ్యవధి తో సహా | డాక్యుమెంట్ ధర జి.యస్.టి రూ॥లలో |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి. నిర్దేశిత స్థలంలో బోర్డింగ్ అలైటింగ్,పార్కింగ్, పాయింట్ మొత్తం స్థలంలో ట్రాక్టర్ బ్లేడ్లతో చదునుచేయుట, రోలర్‌తో రోలింగ్ చేయుట మరియు రోడ్డు రిపేరు చేయుట | 21,53,000/- క్లాస్-2 | 1,07,700/- | 15 రోజులు | 3000+540 |
| 2 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలంలో వరంగల్, కరీంనగర్ మరియు అదిలాబాద్ రీజియన్‌లలో వివిధ ప్రదేశములకు ప్రయాణించు ప్రయాణికులకు క్యూరేలింగ్, బుకింగ్ కౌంటర్లు, తాత్కాలిక షెడ్‌లు మరియు బారికేడింగ్ నిర్మించుట | 32,98,000/- క్లాస్-1 | 1,64,900/- | 15 రోజులు | 4000+720 |
| 3 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలంలో ఖమ్మం మరియు హైదరాబాద్ రీజియన్‌లలో వివిధ ప్రదేశములకు క్యూరేలింగ్, బుకింగ్ కౌంటర్లు, తాత్కాలిక షెడ్‌లు మరియు బారికేడింగ్ నిర్మించుట | 36,88,000/- క్లాస్-1 | 1,84,400/- | 15 రోజులు | 4000+720 |
| 4 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలంలో బోర్డింగ్ పాయింట్ అలైటింగ్ పాయింట్, తాడ్వాయి, చిన్నబోయినపల్లి, చింతల్ క్రాస్‌రోడ్ మరియు ఇతర జాతర పాయింట్‌లలో తాత్కాలిక విద్యుద్దీకరణ పనులు చేయుట | 46,61,000/- సూపర్‌క్లాస్ (ఎలక్ట్రికల్) | 2,33,100/- | 15 రోజులు | 5000+900 |
| 5 | మేడారంలో తాత్కాలిక షాబాదు బండలతో దారి వేయుట, ఇటుక దిమ్మెలు కట్టుట, తాత్కాలిక షెడ్‌లతో ఇసుక చల్లుట | 8,26,000/- క్లాస్-2 | 41,300/- | 15 రోజులు | 2000+360 |
| 6 | మేడారంలో వాటర్‌ట్యాంక్‌లు తెచ్చి బిగించుట, 3,000 లీటర్ల ట్యాంకర్లు కిరాయికి నడుపుట, నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య పనుల కొరకు పైప్ లైన్లు వేయుట | 4,31,000/- క్లాస్-3 | 21,600/- | 15 రోజులు | 1000+180 |

Cont....2

| క్రమ సంఖ్య | పనిపేరు | పనియొక్క అంచనా విలువ రూ॥లలో | టెండర్‌తో పాటు 5% దరావత్తు మొత్తం డి.డి.రూపంలో రూ॥లలో | పూర్తిచేయు కాలవ్యవధి తో సహా | డాక్యుమెంట్ ధర జి.యస్.టి రూ॥లలో |
|---|---|---|---|---|---|
| 7 | తాడ్వాయి, కామారం మరియు చిన్నబోయినపల్లి లలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలములలో చదును చేయుట, తాత్కాలిక షెడ్‌లు బారికేడింగ్‌లు, అప్రోచ్‌రోడ్ యార్డులు చేయుట, చెక్‌పోస్టులు మరియు ఆర్చ్‌లు నిర్మించుట | 9,65,000/- క్లాస్-2 | 48000/- | 15 రోజులు | 2000+360 |
| 8 | తాడ్వాయిలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలములో ఇటుక దిమ్మెలు నిర్మించుట నీటి సరఫరా, జెసిబి కిరాయి కొరకు | 1,23,000/- క్లాస్-4 | 6200/- | 15 రోజులు | 1000+180 |
| 9 | నార్లాపూర్ చింతల్‌క్రాస్‌రోడ్ తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలములో అప్రోచ్‌రోడ్డు యార్డులను ట్రాక్టర్ బ్లేడ్‌తో చదునుచేయుట మరియు తాత్కాలిక షెడ్‌లు నిర్మించుట | 65,000/- క్లాస్-4 | 3300/- | 15 రోజులు | 1000+180 |
| 10 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలములో నిఘా పర్యవేక్షణ మరియు మీటింగ్‌ల కొరకు తాత్కాలిక షెడ్ నిర్మించుట | 4,39,000/- క్లాస్-3 | 22,000/- | 15 రోజులు | 1000+180 |
| 11 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలములో బోర్డింగ్ పాయింట్, అలైటింగ్ పాయింట్ వద్ద చెక్‌పోస్టుల నిర్మాణం కొరకు మరియు స్టేజీ వేయుట, మంచె, ఆర్చ్‌లు వేయుట | 2,35,000/- క్లాస్-3 | 11,800/- | 15 రోజులు | 1000+180 |
| 12 | మేడారంలో మరియు ఇతర జాతర స్థలంలో నైపుణ్యం గల వ్యక్తులను మరియు లేబర్‌ను సప్లై చేయుట | 2,60,000/- క్లాస్-3 | 13,000/- | 15 రోజులు | 1000+180 |
| 13 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలములో యార్డును ఆధునీకరించుట | 4,43,000/- క్లాస్-3 | 22,200/- | 15 రోజులు | 1000+180 |
| 14 | మేడారంలో తాత్కాలిక ఆర్.టి.సి నిర్దేశిత స్థలములో మహిళా అధికారుల విశ్రాంతి గది గాల్వలుమ్ షీట్స్‌తో నిర్మించుట | 5,26,000/- క్లాస్-3 | 26,300/- | 15 రోజులు | 2000+360 |

Cont....3

## నియమ నిబంధనలు

1. టి.యస్.ఆర్.టి.సి క్లాస్ రిజిస్ట్రేషన్ ప్రకారం క్రమ సంఖ్య 2,3 క్లాస్-1 సివిల్ (60 లక్షల అర్హత), క్రమ సంఖ్య 1,5,7 ల కొరకు క్లాస్-2 సివిల్ (30 లక్షల అర్హత), క్రమ సంఖ్య 6,10,11,12,13,14 ల కొరకు క్లాస్-3 (7.50 లక్షల అర్హత), క్రమ సంఖ్య 8,9 ల కొరకు క్లాస్-4 సివిల్ (2లక్షల అర్హత), క్రమ సంఖ్య 4 (విద్యుద్దీకరణ పనులు) కొరకు సూపర్ క్లాస్ ఎలక్ట్రికల్, సిఈఎఫ్ 'ఎ' గ్రేడ్ లైసెన్స్ కలిగి ఉండవలెను మరియు అదే స్వభావం గల పని అంతే మొత్తంలో 50శాతం ఒకే సారి చేసినట్లు అనుభవ పత్రమును ధరఖాస్తు ఫారంతో పాటు తప్పని సరిగా దాఖలు చేయవలెను.
2. క్రమ సంఖ్య 2,3,4 లలో పేర్కొనబడిన పనుల కొరకు అదేస్వభావము గల పనులు చేయించినవారు మరియు రిజిస్ట్రేషన్ లేకున్న ఇంతకుముందు ఆర్.టి.సిలో మేడారం జాతరలో గాని మరియు ఇతర జాతరలలో గా అదేరకమైన అంతే మొత్తంలో కాని ఎక్కువ మొత్తంలో కాని పనిచేసిన వారు అనుభవ పత్రములతో దరఖాస్తు చేసుకోవచ్చు.
3. సంబంధిత పనుల టెండర్ షెడ్యూళ్ల కొరకు, షెడ్యూల్ ఖరీదు అమ్మకం పన్నుతో కలిపి టెండర్ ప్రకటనలో సంబంధిత కాలం నెంబర్-6లో తెలిపిన విధంగా ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ టి.యస్.ఆర్.టి.సి వరంగల్ వారి పేర తీసిన బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ జతపరిచి తేది 09-12-2023 లోపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.యస్.ఆర్.టి.సి వరంగల్ వారి కార్యాలయమునకు అందేలా పంపగలరు.
4. టెండర్ షెడ్యూళ్ళు తేది 11-12-2023 మరియు 12-12-2023 రోజులలో కార్యాలయ పనివేళలలో ఉ॥10.30 గం॥ల నుండి సాయంత్రం 5.00గం॥ల వరకు జారీచేయబడును. సంబంధిత పనుల కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.యస్.ఆర్.టి.సి వరంగల్ వారి కార్యాలయములో తనిఖీ నిమిత్తం ప్లానులు తయారుచేసి అందుబాటులో ఉంచబడనైనది. టెండర్ షెడ్యూళ్ళు పోస్ట్ ద్వారా పంపబడవు మరియు పంపకూడదు.
5. పూర్తి చేసిన, సీల్డు టెండర్ షెడ్యూళ్ళకు దరావత్తు మొత్తము డి.డి రూపంలో టెండరు నోటీస్ కాలం నెం.4లో తెలిపిన విధముగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.యస్.ఆర్.టి.సి వరంగల్ వారి పేర తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ జతపరిచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.యస్.ఆర్.టి.సి వరంగల్ వారి కార్యాలయంలో ఉంచిన టెండర్ బాక్స్‌లో తేది 13-12-2023 రోజున మధ్యాహ్నం 2.00గం॥ల వరకు వేయగలరు. పోస్ట్ ద్వారా పంపకూడదు.
6. టి.యస్.డి.యస్.యస్. వారి టెండరింగ్ ప్రకారం పార్టీలకు డైరెక్షన్ ఇవ్వడమైనది. ప్రతి పని కొరకు విడిగా దరఖాస్తులు దాఖలు చేయాలి. టి.యస్.ఆర్.టి.సి రిజిస్టర్ కాంట్రాక్టర్లు దరఖాస్తు ఫారముతో పాటు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కాపీని దాఖలు చేయాలి. ఎవరైతే కాంట్రాక్టర్లు టి.యస్.ఆర్.టి.సి చే రిజిస్టర్ కాని వారు దరఖాస్తు తో పాటు ఇతర శాఖల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పని అనుభవము, ఆదాయపన్ను అనుమతి పత్రము, ఆర్థిక స్థోమత పత్రములు దాఖలు చేయాలి. ఈ టెండరు ప్రకటనలోని సంబంధిత సమాచారము దరఖాస్తుతో పాటు దాఖలు చేయకపోతే అట్టి వారికి టెండరు షెడ్యూళ్ళు జారీచేయబడవు మరియు దరఖాస్తు ఖరీదు వాపసు చేయబడదు.
7. నిర్ణీత తేది తరువాత పోస్టు లేదా కొరియర్ ద్వారా అందిన దరఖాస్తులకు టి.యస్.ఆర్.టి.సి భాధ్యత వహించదు.
8. ఇతర వివరములను ఈ దిగువ సంతకము దారు కార్యాలయము మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.యస్.ఆర్.టి.సి వరంగల్ వారి కార్యాలయముల నుండి ఆఫీసువేళలో పొందవచ్చును.
9. ఎట్టి కారణము చూపకుండా టెండరు షెడ్యూళ్ళ మార్పు మరియు రద్దుచేసే అధికారము సంబంధిత అధికారికి కలదు.

రీజనల్ మేనేజర్,

TSRTC/వరంగల్